నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023

JAGTIAL

పేజీలు : 12
PAGES

# బీఆర్ఎస్ గెలిస్తే
## బతుకులు బాగుంటయ్



రాయికల్: రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత



జగిత్యాల పట్టణంలోని నీళ్ల బాయి వద్ద రోడ్ షోకు హాజరైన ప్రజలు

- వలసల నుంచి పనులు ఇచ్చేస్థాయికి చేరాం
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- కాంగ్రెస్ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలే
- జీవన్ రెడ్డికి ఇంకా ఎన్నిసార్లు చివరి అవకాశం ఇవ్వాలి
- ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- తెచ్చుకున్న రాష్ట్రాన్ని తెర్లు చేసుకోవద్దు
- అప్పుడెట్ల ఉన్నదో.. ఇప్పుడెట్ల ఉన్నదో చూడండి
- జగిత్యాల అభ్యర్థి సంజయ్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించండి
- కారు గుర్తుపై ఓట్లు గుద్దితే ఈవీఎం మిషన్లే దద్దరిల్లాలి
- మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతం.. అల్లీపూర్‌ను మండలంగా చేస్తం
- జగిత్యాల నియోజకవర్గ రోడ్‌షోలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

.. 10లో

'రాష్ట్రం వస్తే చీకట్లు అలుముకుంటయి. నీళ్లు రావు. కరువు తాండవిస్తుంది. ఇలా ఆనాడు ఆంధ్రాపాలకులు హేళన చేసిన్రు. కానీ, సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. ఒకప్పుడు వలస బతుకులతో ఆగమైన తెలంగాణ, ఇప్పుడు బతుకుదెరువు చూపే స్థాయికి ఎదిగింది. నేనొక్కటే చెబుతున్నా. రాష్ట్రం అప్పుడు ఎట్లుండె.. ఇప్పుడెట్ల ఉన్నది? ఎంతగా అభివృద్ధి చెందిందో గుర్తించాలి. బీఆర్ఎస్ గెలిస్తే ప్రజలు గెలుస్తరు. ప్రజలు బతుకులు బాగుంటయ్' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా శనివారం ఆమె నియోజకవర్గంలో నిర్వహించిన రోడ్ షోలకు హాజరయ్యారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు ఏకదాటిగా రాయికల్ మండలం మైతాపూర్, ఇటిక్యాల, భూపతిపూర్, తాట్లవాయి, కట్కాపూర్, బీర్‌పూర్, అల్లీపూర్, రాయికల్‌తోపాటు జగిత్యాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ప్రసంగించారు. కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని, నమ్మి మోసపోవద్దని, తెలంగాణను తెర్లు చేసుకోవద్దని సూచించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్‌రెడ్డి లాస్ట్ ఛాన్స్ ఇవ్వాలని అంటున్నారని, ఆయనకు ఇంకా ఎన్నిసార్లు అవకాశం ఇస్తారని ప్రశ్నించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సంజయ్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని, కారుగుర్తుపై ప్రజలు గుద్దుడు గుద్దితే ఈవీఎం మిషన్లు దద్దరిల్లాలన్నారు.

**- జగిత్యాల, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)**

### అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి



జగిత్యాల నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన. రాయికల్ పట్టణంతో పాటు అన్ని గ్రామాలను బాగు చేసిన. ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి. రెండో సారి గెలిపించాలి. మీరు-నేను కార్యక్రమంలో రాయికల్ మండలంలో ప్రతి గ్రామంలో తిరిగిన. పల్లె నిద్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించిన. ₹25కోట్లతో ఇటిక్యాల, కొత్తపేట, బోర్నపెల్లి వాగుల వద్ద ఐదు చెక్‌డ్యాంలు నిర్మించిన. దీంతో పరిసర గ్రామాల్లో భూ గర్భ జలాలు పెరిగినయి. రామారావుపల్లె వాగుపై రూ.10కోట్లతో బ్రిడ్జిని నిర్మిస్తున్న. ఇటిక్యాల ఒడ్డెర కాలనీకి రోడ్డు వేయిస్త. వైద్యుడిగా, ఎమ్మెల్యేగా తనను ప్రజలు ఎంతో ఆదరిస్తున్నరు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ దీవించండి. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.

**- రోడ్‌షోలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్**

# 10హెచ్‌పీ మోటర్లపై రచ్చ

..వివరాలు 6లో

- పెద్ద మోటర్లకు మారితే ఒక్కో రైతుపై లక్ష దాకా ఆర్థిక భారం
- భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతులోకం
- ఎవుసానికి 10 హెచ్‌పీ వాడుతరా..? అంటూ సూటి ప్రశ్న
- కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం
- మళ్లీ మాటమార్చి 24గంటలు అనడంపై విమర్శలు
- ఆ పార్టీ నాయకులను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిక
- ప్రస్తుతమున్న విద్యుత్ సామర్థ్యం సరిపోదంటున్న అధికారులు

### కాంగ్రెస్ పూటకోమాట.. రైతులను ఆగం చేసే కుట్ర



అన్నదాతలను ఆగం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతున్నదా? 24 గంటల కరెంట్‌పై మాయమాటలు చెబుతున్నదా..? పూటకోమాటతో పుట్టిముంచే కుట్రలు చేస్తున్నదా..? అంటే రైతులోకం అవుననే తేల్చి చెబుతున్నది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరే అందుకు నిదర్శనమని ఆగ్రహిస్తున్నది. ఓసారి రైతులకు మూడు గంటల కరంటే చాలని, మరోసారి 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకుంటే సరిపోతుందని, ఇప్పుడు మ్యానిఫెస్టోలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామంటూ డ్రామాలు ఆడుతున్నదని మండిపడుతున్నది. వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, అన్నదాతలను అప్పులపాల్జేసేలా వ్యవహరిస్తున్నారంటూ భగ్గుమంటున్నది. అసలు రేవంత్ చెప్పినట్టు.. ఎవుసానికి ఎవరైనా పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే బోర్లుంటయా..? భూమిలో నీళ్లుంటయా..? ఊటలొస్తయా..? అని ప్రశ్నిస్తున్నది. 10 హెచ్‌పీ పెట్టాల్సి వస్తే ప్రతి రైతుపైనా లక్ష రూపాయల వరకు భారం పడుతుందని, ఉమ్మడి జిల్లాలో 4.18 లక్షల మంది కర్షకుల బతుకులు ఆగమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఆ పార్టీ నేతలు అజ్ఞానంలో ఉన్నారని, తాము చేసిన తప్పులను సరిదిద్దుకొనేందుకు అడ్డదిడ్డమైన సలహాలు ఇస్తున్నారని ఎద్దేవా చేస్తున్నది. వాళ్లను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిస్తున్నది.

**- కరీంనగర్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



పెగడపల్లి : మద్దులపల్లిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి ఈశ్వర్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే జీవితాలు ఆగమే

- రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే అయితది
- కష్టాలే దిక్కవుతయి.. పథకాలు రావు
- మూడు గంటల కరెంటిచ్చే ఆ పార్టీ కావాలా..? 24 గంటల బీఆర్ఎస్ కావాలా..?
- ప్రజలారా మీరే ఆలోచించాలి
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- మద్దులపల్లి, బతికపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర

.. 12లో